# శుభ తెలంగాణ

RNI-TELTEL/2017/72695

5 నవంబర్ 2022

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :247

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167




## హైకోర్టు భిన్నమైన తీర్పులు ఎలా ఇస్తుంది

- ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితుల రిమాండ్ కు తిరస్కరించిన ఏసీబీ కోర్టు
- ఆ తర్వాత రిమాండ్ కు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు
- హైకోర్టు తీర్పును రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో నిందితుల పిటిషన్
- తదుపరి విచారణ ఈ నెల 7కు వాయిదా

వివరాలు 2లో..

# ఆ వీడియోలు జబర్దస్త్ కామెడీ షోలా ఉన్నయ్

## ఫాంహౌజ్ డ్రామా స్క్రిప్టు ఢిల్లీలోనే రాసిండు :బండి సంజయ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేసీఆర్ ప్రెస్ మీట్ జబర్దస్త్ కామెడీ షో అంటూ బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ ట్వీట్ చేశారు. దీని నిర్మాత, డైరెక్టర్, రైటర్ కేసీఆరేనని సెటైర్లు వేశారు. ఫాంహౌజ్ డ్రామాలో నటించింది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలని ట్వీట్ చేశారు. మీడియా పార్ట్ నర్ పింక్ మీడియా అంటూ బండి సంజయ్ పోస్ట్ పెట్టారు. మరోవైపు మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనలో కేసీఆర్ చూపించిన వీడియోలో ఏమిలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బయటివాళ్లతో బేరసారాలు చేసే కర్మ తమకు లేదన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలని.. బ్రోకర్ల ద్వారా పార్టీలో ఎవరిని చేర్చుకోమని చెప్పారు. 100 కోట్లు కాదు 100పైసలకు కూడా ఆ ఎమ్మెల్యేలను ఎవరు కొనరని ఎద్దేవా చేశారు. ఫాంహౌజ్ ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. ఫాంహౌస్ ఘటనలో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలు ఏ పార్టీ నుంచి వచ్చారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆర్ కాదా అని అడిగారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని విమర్శించారు. స్వామిజీలతో ప్రభుత్వం కూలిపోతుందా అని ప్రశ్నించారు. ఎన్నో పార్టీల గొంతు నొక్కి..



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కేసీఆర్.. ప్రజాస్వామ్యాన్ని బతికించండి అనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కిషన్ రెడ్డి విమర్శిం చారు. మునుగోడు బైపోల్ తర్వాత కేసీఆర్?లో ఆందోళన పెరిగిందన్నారు. ఎన్టీఆర్ పై చెప్పులు వేసిన ఘటనలో కేసీఆర్ లేడా అని ప్రశ్నించారు.

# రైతు ద్రోహి సీఎం కేసీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అన్ని వ ర్గాల ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్ ఓ 420 అని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరో పించారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఒక్కో ఓటుకు వేల రూపాయలు ఇచ్చిన కేసీఆర్.. మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలిపారు. మునుగోడులో నల్లా తిప్పితే మంచినీళ్లకు బదులు లిక్కర్ వచ్చిందని ఆరోపించారు. సర్పంచ్ లు, ఎంపిటీసీలు, వార్డు నెంబర్లకు కార్లు, కోట్లు ఇచ్చి కొనుగోలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను

వివరాలు 2లో..

### అప్పుడు చంద్రబాబు చేసిందే..

# ఇప్పుడు కేసీఆర్ చేస్తున్నారు

- ప్రభుత్వాన్ని స్వామీజీలు కూల్చగలరా? అని కిషన్ రెడ్డి ప్రశ్న
- రోహిత్ రెడ్డి నీతిమంతుడైనట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా
- ఎమ్మెల్యేలను కొనాల్సిన కర్మ బీజేపీకి లేదని వ్యాఖ్య

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగో లు చేసేందుకు యత్నించారనే అంశం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. ఇదే అంశంపై ముఖ్యమంత్రి కేసీఆర్ మీడియా సమావేశంలో బీజేపీపై నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మాట్లాడుతూ... కేసీఆర్ చూపించిన వీడియోలో ఆయన ప్రభుత్వాన్ని కూల్చే విధంగా ఎక్కడా లేదని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం

వివరాలు 2లో..





## తెలంగాణ టిడిపి అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ నియమితుల య్యారు. జ్ఞానేశ్వర్‌ను టీఎస్ టీడీపీ అధ్యక్షుడిగా నియమి స్తున్నట్లు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నా యుడు శుక్రవారం నాడు ప్రకటించారు. తెలంగాణలో సీని యర్ రాజకీయ వేత్త కాసాని జ్ఞానేశ్వర్ కొన్ని దశాబ్దాలుగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. బడుగు వర్గాల నేతగా కాసాని జ్ఞానేశ్వర్‌కు గుర్తింపు ఉంది. ప్రస్తుత అధ్యక్షులు బక్కని నర్సింహులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులయ్యారు.

## రాహుల్ గాంధీపై కేసు నమోదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత్ జోడో పేరిట పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఊహించని వివాదంలో చిక్కుకున్నారు. పాదయాత్రలో కేజీఎఫ్-2 పాటలను వినియోగిస్తున్నారం టూ రాహుల్ గాంధీ తదితరులపై కేసు నమోదైంది. కేజీఎఫ్-2 పాటలపై హక్కులను కలిగివున్న బెంగళూరుకు చెందిన ఎమ్మార్టీ మ్యూజిక్ అనే మ్యూజిక్ ప్లాట్ ఫాం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సుప్రియా శ్రీనటే కాపీరైట్ ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఎమ్మార్టీ మ్యూజిక్ పేర్కొంది. కేజీఎఫ్-2 హిందీ వెర్షన్ పాటలపై హక్కులను సొంతం చేసుకునేందుకు తాము భారీ మొత్తంలో చెల్లించామని, అయితే కాంగ్రెస్ పార్టీ నేతలు తమ అనుమతి లేకుండా ఈ పాటలను వాడుకుంటున్నారని, తమ పాటల బ్యాక్ గ్రౌండ్ తో వీడియోలు రూపొందిస్తున్నారని ఎమ్మార్టీ మ్యూజిక్ ఆరోపించింది. ఎమ్మార్టీ మ్యూజిక్ ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో స్టే ఎత్తివేయండి...

## హైకోర్టులో తెలంగాణ సర్కారు పిటిషన్

- ఈ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతోందని ప్రభుత్వం వెల్లడి
- కేసు నమోదైన వెంటనే దర్యాప్తు ఏకపక్షమని బీజేపీ చెప్పడం బాధాకరమని వ్యాఖ్య
- పంచనామాను ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన అవసరం లేదని వెల్లడి

టీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకు సంబంధించి తెలంగాణ సర్కారు హైకోర్టులో శుక్రవారం ఓ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు దర్యాప్తుపై విధించిన స్టేను ఎత్తివేయాలని ప్రభుత్వం తన పిటిషన్ లో హైకోర్టును కోరింది. ఈ సందర్భంగా కేసులో చోటుచేసుకున్న పలు కీలక

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ పై ఎలాంటి రెక్కీ జరగలేదు...

- గత నెల 31న రాత్రి పవన్ ఇంటి వద్ద యువకుల హంగామా
- పవన్ సెక్యూరిటీ సిబ్బందితో గొడవకు దిగిన వైనం
- పోలీసుల విచారణలో మద్యం మత్తులోనే అలా చేశామని వెల్లడి
- ఈ వ్యవహారంలో రెక్కీ గానీ, దాడికి కుట్ర గానీ లేదన్న జూబ్లీహిల్స్ పోలీసులు
- జూబ్లీహిల్స్ పోలీసుల నివేదకను విడుదల చేసిన తెలంగాణ పోలీసు శాఖ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై దాడికి కుట్ర జరుగుతోందని, ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని ఆయన ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించారం టూ జరుగుతున్న ప్రచారంపై తెలంగాణ పోలీసు శాఖ శుక్రవారం వివరణ ఇచ్చింది. పవన్ కల్యాణ్ ఇంటి వద్ద ఎలాంటి రెక్కీ జరగలేదని, పదన్ పై దాడికి కూడా కుట్ర కూడా

వివరాలు 2లో..

## మునుగోడు ఎన్నికల ఈవీఎంలను మార్చేస్తుండ్రు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగో డు ఎన్ని కల- ఈవీఎం లను మానుప్యులేట్, రీప్లేస్ చేస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఉదయం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాత్రి ఈవీఎం లతో వచ్చిన ట్రక్.. అనుకోకుండా మాయమైందని ఆరోపించిన ఆయన.. మునుగోడు ఉప ఎన్నికలో గెలుపు కోసం గోల్ మాల్ చేస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించా రు.ఈవీఎంల ట్యాంపరింగ్ జరగకపోతే తాను 50వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు కోట్ల రూపాయలు పంచినా.. తాను మాత్రం ఒక్క రూపాయి కూడా పంచకుండా గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు.



వివరాలు 2లో..

# పవన్ కల్యాణ్ పై ఎలాంటి రెక్కీ జరగలేదు...

-మొదటి పేజి తరువాయి

జరగలేదని ఆ శాఖ వెల్లడించింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఇచ్చిన నివేదికను తెలంగాణ పోలీసు శాఖ శుక్రవారం విడుదల చేసింది. గత నెల 31న రాత్రి సమయంలో ఆదిత్య, సాయికృష్ణ, వినోద్ అనే ముగ్గురు యువకులు హైదరాబాద్ లోని పవన్ ఇంటి వద్ద పవన్ బౌన్సర్లతో గొడవకు దిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పవన్ ఇంటిపై రెక్కీ నిర్వహించేందుకే ఆ యువకులు అక్కడికి వచ్చారని, అంతేకాకుండా పవన్ ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెంబడిస్తున్నారని జనసేన ఆందోళన వ్యక్తం చేసింది. గత నెల 31న రాత్రి ఘటనపై పవన్ సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు... గొడవకు కారణమైన యువకులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా మద్యం మత్తులోనే తాము పవన్ కల్యాణ్ ఇంటి వద్ద కారు ఆపామని, ఆ సమయంలో తమ కారును అక్కడి నుంచి తీయమన్న పవన్ సెక్యూరిటీ సిబ్బందితో గొడవకు దిగామని ఆ యువకులు చెప్పినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో సదరు యువకులకు నోటీసులు జారీ చేసిన పంపించివేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో రెక్కీ గానీ, పవన్ పై దాడికి కుట్ర గానీ జరగలేదని వారు తేల్చేశారు.

# హైకోర్టు భిన్నమైన తీర్పులు ఎలా ఇస్తుంది

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేకెత్తించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం కేసులో అరెస్టయిన నిందితులు దాఖలు చేసిన పిటిషన్ పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ గవాయ్, జస్టిస్ నాగరత్నలతో కూడిన బెంచ్ ఈ పిటిషన్ పై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నిందితులు బెయిల్ పిటిషన్ దాఖలు చేసి ఉంటే... ఈ రోజే బెయిల్ ఇచ్చేవారమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే నిందితులు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేయలేదని పేర్కొంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు తాము యత్నించామంటూ అసత్య ఆరోపణలను ఆధారం చేసుకుని తెలంగాణ హైకోర్టు తమను రిమాండ్ కు పంపాలని ఆదేశాలు జారీ చేసిందని, హైకోర్టు ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ లు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ పై శుక్రవారం జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ పోలీసులు పక్షపాత వైఖరితో తమపై కేసు పెట్టారని పిటిషనర్లు వాదించారు. ట్రయల్ కోర్టు తమ రిమాండ్ కు నిరాకరించగా... రెండు రోజులకే ఆ తీర్పును హైకోర్టు మార్చివేసిందని, తమను రిమాండ్ కు పంపిందని తెలిపారు. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు... హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు ఇలాంటి భిన్నమైన తీర్పులు ఎలా ఇస్తుందని కూడా ప్రశ్నించింది. ఈ కేసులో మెరిట్స్ ఆధారంగానే విచారణ చేపట్టాలని ట్రయల్ కోర్టుకు అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పిటిషన్ పై తదుపరి విచారణను ఈ నెల 7కు వాయిదా వేసింది.

# అప్పుడు చంద్రబాబు చేసిందే.. ఇప్పుడు కేసీఆర్ చేస్తున్నారు

-మొదటి పేజి తరువాయి

అంత బలహీనంగా ఉందా? అని ప్రశ్నించారు. స్వామీజీలు ప్రభుత్వాలను కూల్చేంత సీన్ ఉంటుందా? అని అడిగారు.ఆ నలుగురు ఎమ్మెల్యేలలో ముగ్గురు ఏ పార్టీ నుంచి గెలిచారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. పక్క పార్టీల్లో గెలిచిన వారిని లాక్కున్న మీరా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది? అని దుయ్యబ ట్టారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పెద్ద నీతిమంతుడైనట్టు చెపుతున్నారని దుయ్యబట్టారు. ఎప్పుడూ చెప్పే విషయాలనే కేసీఆర్ మళ్లీ చెప్పారని ఎద్దేవా చేశారు. తనలోని ఆక్రోశాన్ని, అభద్రతాభావాన్ని మరోసారి వెళ్లగక్కారని అన్నారు. తనకి తానే తన సీఎం పదవిని చులకన చేసేలా కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. బ్రోకర్ల ద్వారా ఇతర పార్టీల నేతలను చేర్చుకునే అవకాశం మీకు ఉందేమో కానీ... బీజేపీకి లేదని అన్నారు. తన తర్వాత తన కుమారుడు కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేడేమో అనే భయంతో కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని... గిమ్మిక్కులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేలను కొనాల్సిన కర్మ బీజేపీకి లేదని చెప్పారు. గతంలో ప్రత్యేకహోదా పేరుతో బీజేపీపై చంద్రబాబు ఎలా బురద చల్లే ప్రయత్నం చేశారో... ఇప్పుడు కేసీఆర్ కూడా అదే చేస్తున్నారని... బీజేపీని ఓడించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో స్టే ఎత్తివేయండి...

-మొదటి పేజి తరువాయి

పరిణామాలను తెలంగాణ సర్కారు తన పిటిషన్ లో పేర్కొంది. కేసు దర్యాప్తులో జాప్యం చోటుచేసుకుంటే... సాక్ష్యాలు తారుమారు అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతోందని ప్రభుత్వం తెలిపింది. కేసు నమోదై 24 గంటలు కూడా గడవకముందే దర్యాప్తు ఏకపక్షంగా జరుగుతోందని బీజేపీ ఆరోపించడం బాధాకరమని తెలిపింది. నిరాధార ఆరోపణలతోనే బీజేపీ పిటిషన్ వేసిందని పేర్కొంది. పంచనామాలో మధ్యవర్తుల సంతకం దగ్గర తేదీలు రాయడంలో పొరపాటు జరిగిందని వివరించింది. పిటిషన్ పై విచారణలో పంచనామాను ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది.

## బాధితుడికి చికిత్స చేసిన గవర్నర్ తమిళి సై



తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మరోసారి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. ఇటీవలే విమానంలో తీవ్ర అస్వస్థతకు గురైన వ్యక్తికి అత్యవసర చికిత్స అందించిన తమిళిసై పై ప్రశంసల జల్లు కురిసింది. తాజాగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి చికిత్స అందించారు. అనంతరం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోను ట్వీట్ చేశారు. పుదుచ్చేరి నుంచి చెన్నైకి గవర్నర్ తమిళి సై వస్తున్నారు. ఓ ప్రాంతంలో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీనిని చూసిన ఆమె.. వెంటనే కాన్వాయ్ ను ఆపారు. బాధితుడి వద్దకు వెళ్లి రక్తస్రావం కాకుండా కట్టు కట్టారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆసుపత్రిలో చేరిపించేందుకు చర్యలు తీసుకున్నారు. అంబులెన్స్ లో ఆస్పత్రికి పంపించిన అనంతరం బాధితుడికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు సహాయం చేస్తే వారి ప్రాణాలు నిలబడుతాయని గవర్నర్ తమిళి సై పోస్టులో పేర్కొన్నారు.

# మునుగోడు ఎన్నికల ఈవీఎంలను మార్చేస్తుండ్రు

-మొదటి పేజి తరువాయి

మును గోడు ఉప ఎన్నిక దేశంలోనే అత్యంత ఖరీదైన ఉప ఎన్నిక అని కేఏ పాల్ పేర్కొన్నారు.

**మునుగోడులో గెలిస్తే సీఎం అవుతా**

మునుగోడు ఉప ఎన్నికలో గెలిస్తే తాను సీఎం అవుతానని కేఏ పాల్ జోస్యం చెప్పారు. " నేను స్వయంగా వంద బూత్ లను పరిశీలించా.. నాకు 1లక్ష 10వేలు పడ్తాయి.. నాపై నమ్మకం ఉంచిన ఈ ప్రాంత ప్రజలకు విశ్వాసపాత్రుడిగా ఉంటా.." అని కేఏ పాల్ అన్నారు. తాను ప్రపంచ వ్యాప్తంగా 155 దేశాలు తిరిగానని గుర్తు చేశారు. మీరు ఎలక్షన్ చేయలేరని అమిత్ షా అన్నారుఒక సందర్భంలో తనకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మధ్య ఘర్షణ జరిగిందని, మీరు ఎన్నికల్లో పోటీ చేయకండి.. మీరు ఎలక్షన్ చేయలేరని అమిత్ షా అన్నారని కేఏ పాల్ వెల్లడించారు. మునుగోడు పోలింగ్ సందర్భంగా ఛీఫ్ ఎన్నికల అధికారితో మాట్లాడానని.. ఓ పోలీస్ అధికారి నాతో మిస్ బిహేవ్ చేశాడని ఆరోపించారు. పక్కనే ఉన్న ఎస్పీ ఉన్నా కనీసం పట్టించుకోలేదన్నారు. తన మీద మూడు ఎటాక్ లు జరిగాయని కేఏ పాల్ ఆరోపించారు. మీకు ప్రాణహానీ ఉందని పలువురు అధికారులు స్వయంగా చెప్పారని.. జిల్లా ఎస్పీ టీఆర్ఎస్ ఏజెంట్ గా పనిచేశారని కేఏ పాల్ విమర్శించారు.

**తెలంగాణకు ఐదు లక్షల కోట్ల అప్పులు చేయడానికి కేసీఆర్ ఏమైనా కేఏ పాలా..? అంబేద్కరా..?**

అసలు కేసీఆర్ ఎవరు..? తెలంగాణ ద్రోహి, నాలుగు లక్షల కోట్లు అప్పులు చేస్తారా..? ఆయనేమైనా అంబేద్కర్ నా..? కేఏ పాల్ నా..? అని కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడులో ఓడిపోతున్నానని కేసీఆర్ కు అర్థమైందన్నారు. దేశంలో బీజేపీ ఈడీ, సీబీఐలను వాడుకుంటుంటే.. కేసీఆర్ మాత్రం సీబీసీఐడిని వాడుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణను అభివృద్ధి చేద్దామంటే.. ఎందుకు ముందుకు రావట్లేదు.. ? మునుగోడు లో అసలు ఏమైనా అభివృద్ధి జరిగిందా..? అని కేఏ పాల్ ప్రశ్నించారు. సేవ్ ఇండియా ఫ్రమ్ మోదీ' పేరుతో బుక్ రాశానని కేఏ పాల్ వెల్లడించారు. "నిన్న ఉపఎన్నిక జరిగితే.. రెండు రోజుల తర్వాత కౌంటింగ్ ఏంటి..? కోర్టు చెప్పినా.. ఎందుకు సెక్యూరిటీ, గన్ మేన్లను ఇవ్వట్లేదు. మీ బహిరంగ సభలో జనాలు ఎక్కడైనా ఉన్నారా..? ఆ టైమ్ లో అంతా నా దగ్గర 40వేల మందికి పైగా ఉన్నారు.. ఈవీఎం టాంపరింగ్ జరక్కపోతే.. మినిమమ్ 50వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తా.. మునుగోడు ప్రజల సమస్య పరిష్కారం కోసం తిరుగుతా.. కేఏ పాల్ సీఎం, సీఎం అంటూ స్లోగన్ చేస్తుంటే.. ఎస్పీ హడలిపోయారు... ప్రపంచంలోని ఎందరో నియంతలను చూశా.. కేసీఆర్ లాంటి వారిని మాత్రం చూడలేదు.. నేను అందరినీ సమానంగా చూస్తాను.. కేసీఆర్ ఐదు లక్షల కోట్లు అప్పులు చేస్తే . మోదీ 80 లక్షల కోట్లు అప్పులు చేశారు.." అని కేఏ పాల్ విమర్శించారు. కేసీఆర్ ముక్త్, బీజేపీ ముక్త్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ చేస్తానని కేఏ పాల్ జోస్యం చెప్పారు.

# రైతు ద్రోహి సీఎం కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

కేసీఆర్ కొనుగోలు చేస్తే తప్పులేదు. కానీ బీజేపీ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే ఆయనకు తప్పుగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు.

**రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వడం లేదు**

సీఎం కేసీఆర్ రైతు ద్రోహి అని వైఎస్ షర్మిల ఆరోపించారు. తెలంగాణలో రైతులు సంతోషంగా ఉన్నారని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి..రైతు బంధుతో కోటీశ్వరులు అయిపోతారా అని నిలదీశారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే నష్టపరిహారం రైతులకు అందడం లేదన్నారు. టీఆర్ఎస్ పాలనలో రైతు బీమా ఇవ్వడం లేదని విమర్శించారు. 8 ఏండ్ల టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో 800 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేసిండు**

తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్..అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని షర్మిల స్పష్టంచేశారు. 8 ఏండ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఇవ్వడం లేదన్నారు. డిగ్రీలు, పీజీలు చదివినా ఉద్యోగాలు రావడం లేదన్నారు. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో దాదాపు 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే..అందులో 20 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇవ్వమంటే హమాలీ పని చేసుకోవాలని ఓ మంత్రి ఉచిత సలహా ఇవ్వడంపై మండిపడ్డారు. నిరుద్యోగంలో తెలంగాణ నెంబర్ గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రాజెక్టుల పేరుతో ప్రజా సొమ్మును దోచుకున్నరు**

మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని రూ. 4 లక్షల కోట్లు అప్పులు చేశారని షర్మిల ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సొమ్మును దోచుకున్నారని తెలిపారు. రూ. లక్షా 20 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. 70 వేల కోట్లు దోచుకున్నారన్నారు. ఇంత అవినీతి సొమ్మును వెనకేసుకున్నా విపక్ష నేతలు ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు. కేసీఆర్ అవినీతిపై ఢిల్లీకి వెళ్లి సీబీఐకి ఫిర్యాదు చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్టీపీ ఒక్కటే అన్నారు. ఎక్కడ ముఖ్యమంత్రి అవినీతి బయటపడుతుందనే భయంతోనే రాష్ట్రంలోకి సీబీఐని రానివ్వకుండా రహస్యంగా జీవో తీసుకొచ్చారని ప్రశ్నించారు. షర్మిల ప్రజా ప్రస్థానం యాత్ర 3 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఆర్ఎస్ అవినీతిని ఎండగట్టారు.

# మునుగోడులో బీజేపీయే గెలవబోతోంది: వివేక్ వెంకటస్వామి



మునుగోడులో బీజేపీ జెండా ఎగురబోతోందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. బీజేపీ గెలవకూడదని టీఆర్ఎస్ అన్ని రకాల ప్రయత్నాలు చేసిందని ఆయన ఆరోపించారు. బీజేపీ పై తప్పుడు ప్రచారాలు చేయించిందని మండిపడ్డారు. ఉపఎన్నికలో గెలుపు కోసం పోలింగ్ జరుగుతున్నప్పుడు కూడా... ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని వివేక్ వెంకటస్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూత్ అధ్యక్షులు కమిట్మెంట్ తో పనిచేయాలని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం రీ ఓపెనింగ్ కోసం తండ్రి కాకా వెంకటస్వామితో కలిసి తాను కృషి చేశానని చెప్పారు. ఈనెల 12న ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలన్నారు.


# అసత్య ప్రచారాన్ని ఆపకపోతే చట్ట పరంగా చర్యలు తీసుకుంటా

- తనను కేసీఆర్ అవమానించారని అసత్య ప్రచారం చేస్తున్నారు
- టీఆర్ఎస్ కుటుంబానికి కేసీఆర్ తండ్రిలాంటి వారు
- కుటుంబ సభ్యులను సంభోదించినట్టే తననకు కూడా సంభోదించారు



బీజేపీ, కాంగ్రెస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిన్న ప్రగతి భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మంత్రులను ఒక వైపు, ఎమ్మెల్యేలను మరోవైపు కూర్చోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని... తాను ఎమ్మెల్యేల వరుసలో కూర్చోవడంతో మంత్రుల వైపు కూర్చోవాలని ముఖ్యమంత్రి సూచించారని అన్నారు. ఈ విషయాన్ని తెలుసుకోకుండా... మంత్రికి, దళిత సమాజానికి అవమానం జరిగిందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. టీఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబమని...కేసీఆర్ కుటుంబానికి తండ్రిలాంటి వారని... కుటుంబ సభ్యులను సంభోదించినట్టుగానే తనను సంభోదించారని చెప్పారు. హరీశ్ రావు కూడా పక్కకు జరిగి తనకు కుర్చీ ఇచ్చారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలు బురద చల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని... లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# వేరే మహిళతో అక్రమ సంబంధం.. సీఐ అరెస్ట్!



మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ రాజును పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, హైదరాబాద్ కమిషనరేట్ లో సౌత్ జోన్ కంట్రోల్ రూమ్ ఇన్స్ పెక్టర్ గా రాజు పని చేస్తున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంత కాలంగా ఈయన మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, మరో మహిళతో ఉన్న సమయంలో ఆయన భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వనస్థలిపురం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. అంతేకాదు, తన భర్తపై కఠన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎదుట ఆమె ఆందోళనకు దిగారు. తన భర్తతో పాటు, అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఇన్స్ పెక్టర్ రాజును పోలీసులు అరెస్ట్ చేశారు.

# తెలంగాణ సమస్యలు తెలుసుకునే యాత్ర ఇది



రాజశేఖర్ రెడ్డి స్వర్ణయుగాన్ని తెలంగాణలో మళ్లీ తేవాలన్న ఉద్దేశంతోనే షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పెట్టిందని వైఎస్ విజయమ్మ అన్నారు. ఎంతో మంది పాదయాత్రకు అడ్డంకులు సృష్టించినా...యాత్ర ఆపాలని ఎన్నో కుట్రలు చేసినా..షర్మిల తలవంచలేదు..తలదించలేదన్నారు. సంకల్పంతోనే పాదయాత్ర చేస్తూ...ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటోందని చెప్పారు. షర్మిల అంటే ఏమిటో..ఆమె గుణం ఏమిటో ఈ యాత్ర ద్వారా తెలిసిందన్నారు. షర్మిల పరిణితి చెందినట్లు ఈ యాత్ర ద్వారా తనకు తెలిసిందని చెప్పారు. వైఎస్ షర్మిల పాదయాత్ర 3వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్ విజయమ్మ మాట్లాడారు.

**మిగులు బడ్జట్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు..**

ఏ ఆశయం కోసమైతే ప్రజలు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారో..ఆ ఆశ..ఆకాంక్ష నెరవేరలేదని వైఎస్ విజయమ్మ అన్నారు. మిగుల బడ్జెట్ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారన్నారు. ప్రభుత్వ తప్పులను షర్మిల పాదయాత్ర ద్వారా వెలికితీస్తోందన్నారు. సమస్యలను వెలికితీయడంతో పాటు..వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. అంతేకాకుండా ప్రతిపక్షాలను తట్టిలేపుతూ..ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా చేస్తుందన్నారు. కాంగ్రెస్ కి చేసిన మోసం... తెలంగాణకు బీజేపీ మోసంపై షర్మిల ప్రశ్నిస్తుందన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మళ్లీ షోకాజ్ నోటీసు..



తెలంగాణ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం శుక్రవారం నాడు మరోసారి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 7వ తేదీలోపుగా సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులో కోరింది. మునుగోడులో ఉప ఎన్నిక నేపథ్యంలో బీజేపీ అభ్యర్థి, తన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటేయాలని వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను కోరినట్లు సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ అయింది. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధిష్టానం గతనెల 22న షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆ సమయంలో ఆస్ట్రేలియా పర్యటనలో ఉండడంతో తనకు నోటీస్ అందలేదని పార్టీ కార్యవర్గం తెలిపింది. తాజాగా హైదరాబాద్ తిరిగి రావడంతో కాంగ్రెస్ పార్టీ మరో సారి నోటీసులు జారీ చేసింది. ఇప్పుడైనా నోటీసుకు స్పందిస్తారో లేదో వేచిచూడాల్సిందే.

## శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పడాల సత్యం నరేష్



ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య,సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక యువజన కార్యవర్గం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన యువ కవి,రచయిత పడాల సత్యం నరేష్ నియమితులయ్యారు,ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆదేశాలపై శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్య లక్ష్మి నుండి నియామక పత్రం అందినట్లు విలేకరులకు తెలిపారు,నిరంతర సాహితీ కార్యక్రమాల విస్తరణలో భాగంగా ఈ కమిటీ నియామకం జరిగినట్లు తెలిపారు.ఎన్నో కవితలు , వ్యాసాలూ రాస్తున్నారు,శ్రీ శ్రీ కళావేదికలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

## గిరిజన విద్యార్థులకు తక్షణమే ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ ఇవ్వాలి

- పి వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జి సక్రు



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు గిరిజన విద్యార్థులకు తక్షణమే ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ ఇవ్వాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జి సక్రు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తూ ఎస్సై, కానిస్టేబుల్ రాత పరీక్షల్లో అర్హత సాధించిన గిరిజన విద్యార్థులకు పార్ట్ 2 అప్లికేషన్ మొదలైన సందర్భంగా ఏజెన్సీ సర్టిఫికెట్ కొరకు అప్లికేషన్ పెట్టుకునే విద్యార్థులకు వారు నివసించే మండల పరిధిలోని ప్రభుత్వ అధికారులు వారి ఆధారాల ప్రకారం తక్షణమే ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ ఇవ్వాలని విద్యార్థులను తరచూ వారి కార్యాలయాల వెంట తిప్పుతూ విద్యార్థులను ఇబ్బంది పెడుతూ వారి సమయాన్ని వృధా చేయకుండా ఏజెన్సీ సర్టిఫికెట్ను తక్షణమే ఇవ్వవలసిందిగా అధికారులను విజ్ఞప్తి చేయడం జరిగింది వివిధ సాకులతో అమాయక గిరిజన విద్యార్థులను ఆఫీస్ చుట్టూ తిప్పుకో వద్దని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ నాయక్ సురేష్ నాయక్ అభిరామ్ నాయక్ రవీందర్ నాయక్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## దామర్ల వెంకన్న ను పరామర్శించిన ఎమ్మెల్యే గాదరి



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామ సర్పంచ్ దామర్ల వెంకన్న తండ్రి వెంకటయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించన ఆకుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్.జడ్పీటీసీ కన్నా సూరంభ,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్రావు, వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు విషువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ శీరంశెట్టి వెంకన్న మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర వారి దేవస్థాన రేనోవేషన్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులను నియమించి ప్రకటించిన...ఎమ్మెల్యే డా.రాజయ్య



నిన్న శుక్రవారం రోజు స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం నందు లింఘాలగణపురం మండలం , జీడికల్ దేవస్థానం రేనోవేషన్ కమిటీ చైర్మన్ గా సానిక మధు మరియు సభ్యులుగా కొండబోయిన లక్ష్మయ్య , బొల్లంపల్లి వెంకటేశ్వర్లు , జిల్లేల వెంకటరెడ్డి , కాటం రాజశేఖర్ , పి.సక్కమ్మ , కారంపూరి శ్రీనివాస్ , కొండబోయిన శ్రీశైలం , కె.రాజశేఖర్ రెడ్డి , కొత్తకొండ గోవర్ధన్ , దడిగె ఐలయ్య గార్లను కమిటీ చైర్మన్ సభ్యులుగా నియమించి ప్రకటించడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ మాట్లాడుతూ....రైతులు నాణ్యమైన ధాన్యాన్ని సెంటర్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు, దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవొద్దు అని అన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ ధాన్యానికి 2060/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2040/- రూపాయలు మద్దతు ధర రైతులకు అందిచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, పీడీ కిరణ్ కుమార్, ఎమ్మార్వో అమిన్ సింగ్, వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు కుందూరి విష్ణు వర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి,గ్రామ సర్పంచ్ భవాని , మండల రైతు బంధు కోఆర్డినేటర్ ఆకుల ఉప్పలయ్య,ఎంపీటీసీ ఉమ, గ్రామ శాఖ అధ్యక్షులు రేసు వెంకన్న మరియు యూత్ నాయకులు శ్రీను, మధు మరియు సర్పంచ్లు,ఎంపీటీసీలు పజాప్రతినిధులు,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీలో మెడికల్ సిట్ సంపాదించిన విద్యార్థికి అభివందనములు

### యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వరికుప్పల సుధాకర్

యాచారం మండలంలోని మల్కీజ్ గూడా గ్రామ విద్యార్థి కాంటేకర్ వరుణ్ రాఘవ్ం కాంటేకర్ నందు ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినటువంటి తన తండ్రి బాటలోనే కష్టపడుతూ ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రంగారెడ్డి జిల్లా జవహర్ నవోదయ విద్యాలయము నందు చదువుకుని రీసెంట్ గా జరిగిన మెడికల్ / నీట్ ఎంట్రన్స్ లో (అల్ ఇండియా రాంక్ 4573 & స్టేట్ రాంక్ 152) మంచి ర్యాంక్ సాధించి ఇండియా లోనే టాప్ 30 కాలేజెస్ లో ఒకటైన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరం లో ఉన్న అతిపెద్ద మెడికల్ కాలేజీ అయినటువంటి గాంధీ మెడికల్ కాలేజీ లో ఎం.బి.బి.ఎస్ కోర్సులో సీటు సంపాదించి మెడికల్ స్టూడెంట్ గ జాయిన్ కాడమనే విషయము కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వరికుప్పల సుధాకర్ తెలుసుకొని చాల సంతోషిస్తూ




భావి యువ డాక్టర్ వరుణ్ రాఘవ్ కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే కష్టపడి చదివి తల్లిదండ్రులకు యాచారం మండలానికి మంచి పేరు తెచ్చి డాక్టర్లు సేవలందించాలని అన్నారు.

## జీడికల్ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల వాలు పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య...



శుక్రవారం నాడు స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నందు లింగాలగణపురం మండలం , జీడికల్ లోని వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి , ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య గారు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి , దేవస్థాన కమిటీ చైర్మన్ సానిక మధు , మండల రైతుబంధు సమితి అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ , నియోజకవర్గ వర్క్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ , జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి , వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్ కుమార్ గార్లు మరియు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్నల్ డాక్టర్.బిక్షపతి ని సన్మానించిన జనగామ కవులు కళాకారులు



బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి జన్మదినం సందర్భంగా జనగామలో జనగామ కవులు కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళలు, సాహిత్యాన్ని,కవులను,కళాకారులను, యువతను, ప్రోత్సాహిస్తున్న బిక్షపతి వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తునే సామాజిక సేవలు చేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. ఇటీవల బమ్మెర గ్రామంలో పోతన జయంతి ఉత్సవాలు గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించిన కళాపోషకుడు బిక్షపతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్షపతి సతిమణి స్వరూపరాణి, జనగామ జిల్లా కవులు, కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ, కో. కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, సాయి రికార్డింగ్ స్టూడియో సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్, సింగర్ నిరోషా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తువుల పంపిణీ






జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామం లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినా పెనుగొండ యాకేందర్ క్రీడాకారులకు చేయూతగా నేనున్నానంటూ ముందుకు వచ్చి క్రీడాకారులకు పదివేల రూపాయలతో క్రీడా దుస్తులను అందజేయడం జరిగింది, యాకేందర్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దని అన్ని పోటీ తత్వాలలో ముందుకు పోవాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోటి క్రీడాకారులు పాల్గొన్నారు,

## ఇన్స్పెక్టర్ రాజు రాసలీలలు

### - రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



ఎల్బీనగర్ నియోజకవర్గ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మారేడుపల్లి మాజీ సీఐ నాగేశ్వరరావు నిర్వాకం మరువకముందే మరో ఇన్స్పెక్టర్ రాసలీలల ఉదంతం బయటకు వచ్చింది. హైదరాబాద్ పోలీసు కమిషన రేట్ పరిధిలోని సౌత్ జోన్ పోలీస్ కంట్రోల్ రూంలో జి.రాజు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో పోలింగ్ డ్యూటీకి వెళ్లిన రాజు విధులు ముగించుకొని తిరిగి హైదరాబాద్ పయనమయ్యారు. వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్రంగూడ వద్ద గురువారం అర్ధరాత్రి చెట్లపొదల్లో ఓ మహిళతో కారులో ఏకాంతంగా ఉండగా, అతని భార్య రెడ్ హ్యాండెడ్ పట్టుకుంది. రాజుకు ఎప్పటి నుంచో వివా హేతర సంబంధం ఉందని అనుమానించిన అతని భార్య తన ఇద్దరు పిల్లల్ని వెంట తీసుకొని భర్త ఉన్న ప్రదేశానికి వెళ్లింది. అటుగా వెళ్తున్న పెట్రోలింగ్ పోలీసులు పిల్లల అరుపులు విని అక్కడకు చేరుకున్నారు. మద్యం మత్తులో ఉన్న రాజు తాను సీఐని అంటూ ఇద్దరు కానిస్టేబుల్స్ పై దాడికి పాల్పడ్డాడు. సీఐ రాజు, అతడి ప్రియురాలిని అదుపులోకి తీసుకున్నారు. తమపై దాడి చేసినందుకు వనస్థలిపురం. పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్స్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ రాజును పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదిలా ఉండగా తనకు, తన పిల్లలకు అన్యాయం చేసిన భర్తపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రాజు భార్య వనస్థలిపురం ఇన్స్పెక్టర్ కోలా సత్యనారాయణకు ఫిర్యాదు చేసింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన దుండిగల్ మున్సిపల్ చైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 24 మంది లబ్దిదారులకు చైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి క్రిష్ణ సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకాన్ని తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుడుము పద్మారావు, గండి మైసమ్మ మండలం తాసిల్దార్ పద్మప్రియ, శంభీపూర్ కృష్ణ , కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ ఆఫీసర్ సాయంతో సంక్షేమ పథకాల సోమ్ము కాజేసిన కేటుగాళ్ళ అరెస్ట్






నకిలీ ధృవ పత్రాలతో పాటు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సహకారంతో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పథకాల సోమ్ము కాజేసిన ముఠాలోని ఇద్దరు నిందితులను టాస్క్ ఫోర్స్ మరియు నర్సంపేట, నెక్కొండ పోలీసులు సంయుక్తంగా కల్సి శుక్రవారం అరెస్ట్ చేయగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్తో సహ మరో ఐదుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితుల నుండి క్లయిం దరఖాస్తులు, సిపియూ, మానిటర్, సెల్ ఫోన్, ఐదువేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో వరంగల్ జిల్లా నెక్కోండ మండల కేంద్రానికి చెందిన రాపాక వీరభద్రస్వామి(47) మరో నిందితుడు వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పర్ష రవి(39) కాగా మరో ఐదుగురు నిందితులు నర్సంపేట మరియు నిక్కోండ మండలాలకు చెందిన మహమ్మద్ అలీ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, లావుడ్యా నరసింహ, చందు, లావుడ్యా పుల్యా, చిందం అశోక్ వున్నారు..

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ కార్మికుల కోసం పది సందర్భాల్లో వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందజేస్తోంది. ఈ పథకాలను తమ ఆదాయ మార్గాలు ఎంచుకున్నారు. ఈ ముఠా సభ్యులు. ఇందులో భాగం నర్సంపేట కార్మిక శాఖ మరియు కార్మికులకు మధ్య ఏజెంటుగా పనిచేస్తూన్న రాపాక వీరభద్రస్వామి కార్మికుల అందించే పథకాల ద్వారా వచ్చే సోమ్ము మిగితా నిందితులతో కల్సి కాజేసేందుకు ప్రణాళికను రూపొందించుకున్నాడు. ఇందులో భాగంగా ప్రధాన నిందితుడు వీరభద్రస్వామి మిగితా ఏజెంట్ల ద్వారా నిందితుడు ఆయా గ్రామాల్లో కార్మికులు ఆకస్మికగాని లేదా ప్రమాదవశాత్తు. మరణించిన, కార్మికుల ఇంటిలో వివాహం లేదా ప్రసవంలాంటి కార్యాక్రమాలకు సంబంధించిన సమాచారాన్నిగా ప్రధాన నిందితుడు వీరభద్రయ్య సేకరించి. ఏజెంట్ల ద్వారానే కార్మికుల కుంటుంబాలకు కార్మిక శాఖ నుండి అందజేసే సంక్షేమాల పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తామని వచ్చిన డబ్బులో కొద్ది శాతం డబ్బు తీసుకుంటామని నమ్మించి వారి నుండి కార్మికునికి సంబంధించిన ఆధార్ మరియు ఇతర గుర్తింపు పత్రాలతో తీసుకోవడంతో పాటు వేయి రూపాయల నుండి ఐదు వేలు రూపాయలు భాధితుల నుండి వసూలు చేసేవారు. అనంతరం నిందితుల్లో ఒకడైన వర్ష రవి నర్సంపేట పట్టణంలో డిటిపి సెంటర్ నిర్వహిస్తుండే వాడు. ఇతని సహకారంతో వీరభద్రస్వామి పథకాలకు అవసరమయిన మరణ, వివాహ, బ్యాంక్ ఛాలాన్లు, హాస్పటల్ డిస్చార్జ్ కార్డులను నకిలీ ధృవీకరణ పత్రాలను సృష్టించి వీటి ద్వారా కార్మికుని పేరు మీద కార్మిక సంక్షేమ పథకాలకు దరఖాస్తు ఫారాలను నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారికి అందజేసేవాడు. వీరభద్రయ్య మరియు లేబర్ అధికారి మధ్య సన్నిహిత సంబంధాల కారణంతో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ జరపకుండా దరఖాస్తులకు అమోదం తెలుపుతూ ఉన్నత అధికారుల దరఖాస్తులను పంపించేవాడు లేబర్ అధికారి, ఈ విధంగా ఈ ముఠా ఇప్పటివరకు మొత్తం తొమ్మిది మంది కార్మికలకు సంబంధించి వివిధ కార్మిక పథకాల వచ్చిన 18లక్షల 70వేల రూపాయలను ముఠా స్వాహా చేసింది. ఈ గోల్మాల సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి నర్సంపేట మరియు నెక్కోండ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్కోర్స్ అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్, ఏసిపి జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు, నెక్కోండ, నర్సంపేట ఎస్.ఐ ఫర్వీన్, శ్రీలక్ష్మీ, టాస్కోర్స్ ఎస్.ఐ లవణ్ కుమార్, టాస్కోర్స్ హెడ్ కానిస్టేబుళ్ళు శ్యాంసుందర్, అశోక్, కానిస్టేబుల్లు నాగరాజు, సృజన్, సురేష్,నవీస్, శ్యాం, శ్రీనులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ క్రీడల నిర్వహణపై సమీక్షా సమావేశం





ఐటిడిఏ పిఓ పోట్రు గౌతమ్

- 13 అంశాల్లో నిర్వహించనున్న క్రీడా పోటీలు
- ఏడు సొసైటీల నుంచి 3500 మంది బాలబాలికలు పాల్గొంటున్నారు - ఐటిడిఏ పిఓ పోట్రూ గౌతమ్

భద్రాచలం: ఈ నెల 28 వ తేదీ నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు పాల్వంచ మండలంలోని కిన్నెరసాని క్రీడా పాఠశాలలో నిర్వహించనున్న ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ పిఓ పోట్రూ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ పీఓ ఛాంబర్ నందు ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ క్రీడల నిర్వహణపై గిరిజన సంక్షేమ, ఎస్సి గురుకుల ఆర్సిఓ, విద్య, పంచాయతీ, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన విదులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 అంశాల్లో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలకు ఏడు సొసైటీల నుంచి 3500 మంది బాలురు బాలికలు ఈ స్పోర్ట్స్ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. భోజన కౌంటర్లు వద్ద రద్దీ నియంత్రణకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు వసతి సౌకర్యం కల్పనకు ఇన్చార్జిలను నియమించినట్లు చెప్పారు. వసతి కల్పనాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరమ్మత్తులు నిర్వహించి సిద్ధం చేయాలని చెప్పారు. మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్రీడాకారులకు, రిఫరీలకు వేరు వేరుగా వసతి సౌకర్యం కల్పించాలని చెప్పారు. భోజనాలు వద్ద బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. స్పోర్ట్స్ ఈవెంట్ క్యాలెండర్ తయారు చేయాలని ఆయన క్రీడల అధికారిని ఆదేశించారు. క్రీడా మైదానంలో విద్యుత్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

**ఇంటర్ సొసైటీ లీగ్ విధివిధానాలు**

గిరిజన సంక్షేమశాఖ కమీషనర్ ఆదేశానుసారం నవంబర్ నెలలో జరగబోయే ఐఎస్ఎల్ (ఇంటర్ సొసైటీ లీగ్) టోర్నమెంట్ లో భాగంగా 17 మరియు 19 సం,,వయస్సు గల క్రీడాకారుల యొక్క ఎంపికలు ది. 05.11.2022న మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, పాల్వంచ మండలం మరియు కొమరం భీం స్టేడియం (మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఉట్నూర్), ఆదిలాబాద్ నందు ది. 06.11.2022న క్రీడల ఎంపికలు జరుగుతాయని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, శ్రీ గౌతం పోట్రు ఐఏఎస్ తెలియజేశారు. ఈ క్రీడా ఎంపికలకు హజరయ్యే విద్యార్థులు తప్పని సరిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నందు నమోదు అయ్యి ఉండి, ఇంటర్మిడియేట్ చదువుతూ 01.01.2004 తర్వాత పుట్టినవారై ఉండాల తెలిపారు. టిడబ్ల్యు పిఎమ్చ్ హాస్టల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నందు ఉండి చదివే గిరిజన బాలబాలికలు మాత్రమే ఇందుకు అర్హులు.

**ఎంపికలు ఈ క్రింది క్రీడాంశాలలో జరుగుతాయి**

??మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు 19 వయస్సు గల (కబడ్డీ, వాలీ బాల్, చెస్ మరియు అథ్లెటిక్స్). ??మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఉట్నూర్, ఆదిలాబాద్ జిల్లా నందు ( U-17 & 19 ఏజ్ గ్రూప్ ఫుట్ బాల్ (బాలురు మాత్రమే), U-17 & U -19 రెజ్లింగ్ (బాలురు & బాలికలు), మరియు U –17 ఏజ్ గ్రూప్ బాలురు మరియు బాలికలు హాకీ, బాక్సింగ్, బాల్ బ్యాడ్మింటన్ మరియు హ్యాండ్ బాల్. ఈ ఎంపికలకు వచ్చే క్రీడాకారుల వయస్సు 01.01.2004 తర్వాత పుట్టినవారై ఉండాలి. టిడబ్ల్యు పిఎమ్చ్ హాస్టల్ లో ఉంటున్నట్లు దృవీకరణ పత్రంతో మరియు 10 వ తరగతి మేమో వెంట తీసుకురావలయును. ఈ క్రీడా ఎంపికలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న టిడబ్ల్యు పిఎమ్చ్ హాస్టల్ లో ఉంటు చదువుతూ ఉండాలని ఆర్.రమాదేవి, ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం తెలియజేసారు. పూర్తి వివరాలకు డా,,యం. వీర నాయక్, స్పోర్ట్స్ అధికారి, ఐ.టి.డి.ఎ భద్రాచలం సంప్రదించాలని (ఫోన్ నెంబర్: 8978477345) తెలియజేసారు.ఈ సమావేశంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిపిఓ రమాకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, గిరిజన ఇంజనీరింగ్ ఈ ఈ తానాజీ, డిఈ రాములు, డిఈఓ సోమశేఖర శర్మ, ఎస్సీ గురుకుల ఆర్ సి ఓ ప్రత్యూష తదితరులు, క్రీడల అధికారి వీరు నాయక్, ఏటిడబ్ల్యుఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓరియంటేషన్ అవగాహన సదస్సు

## ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్న ప్రభ

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మవిశ్వాసమే ఆమె ఆయుధమని విద్యార్థులు ఈ దశ నుండే ఆత్మవిశ్వాసంతో ఉండాలని హయత్ నగర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్స్న ప్రభ తెలియలిపారు.శుక్రవారం రోజున కళాశాలలో ఎన్ఎస్ఎస్ మహిళా విభాగం %డ% ఐసీసీ అధికారిని డాక్టర్. జాహెదా బేగం,మహిళా సాధికారికత విభాగం అధికారిని డాక్టర్. గీతా నాయక్,మహిళా రక్షణ విభాగ అధికారిని డాక్టర్ సునీత ల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు ఓరియంటేషన్ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులు తమ భవిష్యత్తుని ఎలా దిశా నిర్దేశం చేసుకోవాలి. కళాశాలలో విద్యాభ్యాసంతో పాటు ఇతర అవకాశాలను సద్వినియోగం చుకోవాలన్నారు.విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. నాగేంద్ర,సుభాషిణి,సరస్వతి,కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన దుండిగల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ....





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ శ్రీరామ్ నగర్ వద్ద లారీ వేగంగా దూసుకువచ్చి స్కూల్ బస్సును డికొనడంతో విద్యార్థులకు, ఓ విద్యార్థిని తల్లికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణికృష్ణ గాయాలకు గురైన వారిని పరామర్శించారు. అనంతరం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమావేశమై ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బోగేశ్వర్లు, వైస్ చైర్మన్ పద్మారావు, శంభీపూర్ కృష్ణ , కౌన్సిలర్లు భరత్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, సీఐలు రమణారెడ్డి, చంద్రశేఖర్, ఎస్సై రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి ఘన స్వాగతం

- కుటుంబ సభ్యులతో కలసిన టి.పి.సి.సి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్



తెలంగాణ రాష్ట్రం కొరకు నిరుద్యోగులు పిట్టల్లా రాలిపోతున్న తరుణంలో తన మనసు చలించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ తనయుడు కాంగ్రెస్ పార్టీ సూర్యుడు రాహుల్ గాంధీ కి శుక్రవారం బిహెచ్ఇఎల్ వద్ద టి.పి.సి.సి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం శివ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, లక్షలాదిమంది జనాల మధ్య రాహుల్ గాంధీ నడక సాగిస్తున్న తీరు అద్భుతం అనిర్వచనీయమని అన్నారు.ఇంత పెద్ద సాహసోపేతమైన పాదయాత్ర ప్రపంచంలో ఎవరు దేశ యాత్ర చేయలేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలసికట్టుగా పనిచేస్తూ పార్టీనితమ భుజస్కందాల పై వేసుకొని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధినేత, యువనాయడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

# రాంపూర్ లో పోడు భూముల సర్వే.



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఫారెస్ట్ పోడు భూముల సర్వేపిట్లం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రతిభ, సర్వేర్ వెంకట్, నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు ఫారెస్ట్ రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పోడు భూముల సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో ప్రభుత్వ ఆదేశానుసారం సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు కాశిరెడ్డి, బాలా గౌడ్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com